అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 186 | 03-10-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



నీ ధైర్యసాహసాలకు దేశం

## గర్విస్తోంది..

### పైలట్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని మోదీ ఆకాంక్ష

ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో తీవ్రంగా గాయపడినా.. ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. శుక్రవారం వీడియో కాల్ ద్వారా మచ్చార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఘటన సమయంలో కాక్‌పిట్‌లో ఎదురైన పరిస్థితులను కెప్టెన్ ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన చూపించిన ధైర్యసాహసాలను మోదీ మరోసారి ప్రశంసించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

2 లో..

రెండు డీఏల విడుదలకు

## కేబినెట్ ఆమోదం.. టీఎన్జీవోల హర్షం



హైదరాబాద్,
రెండు డీఏల విడుదలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన డీఏల విడుదలకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు టీఎన్జీవో నేతలు మారం జగదీశ్వర్, ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ముఖ్యంగా పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి.. 51 శాతం ఫిట్‌మెంట్‌తో కొత్త పే స్కేళ్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ మంజూరు చేసి ఆర్థిక ఇబ్బందులు తొలగించాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగుల హెల్త్ కార్డుల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి.. వైద్య సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోలు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడని ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. దాదాపు 90 శాతం ఉద్యోగులకు సంబంధించిన ఇలాంటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని టీఎన్జీవో నేతలు సూచించారు. డీఏల విడుదలకు కేబినెట్ ఆమోదం లభించిన నేపథ్యంలో మిగిలిన ఉద్యోగుల సమస్యలపైనా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు



## అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,
హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో ఉమ్మడి కామన్ ట్రావెల్ పాస్ ఈరోజు (శుక్రవారం) నుంచి అందుబాటులోకి వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ చేస్తారని వెల్లడించారు. ఈ పాసుతో పరిధిలోని సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చని చెప్పుకొచ్చారు. ఈ కామన్ పాసుపై సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. పరిధిలోని సిటీ బస్సుల్లో ఈ పాస్ చెల్లుబాటవుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బస్సు -- మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదని తెలిపారు. 25 లక్షలకు పైగా బస్సు ప్రయాణికులకు ఈ కామన్ పాసుతో ప్రయోజనం ఉంటుందని చెప్పుకొచ్చారు. 4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. మెరుగైన లాస్ట్‌మైల్ కనెక్టివిటీపై తాము ఫోకస్ పెట్టామని అన్నారు. ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశామని తెలిపారు.



ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్..

## ఈసీ కీలక ఆదేశాలు

ఓటర్ల జాబితాలో పేరు లేకపోతే.. ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా భారత ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. ాx= ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు.. కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంపిక చేసిన వర్గాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించింది.

2




2

మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి

# కామన్ పాస్..

### భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరణ

భాగ్యనగరంలో మెట్రో, ఆర్టీసీ సేవలకు కామన్ పాస్ అందుబాటులోకి వచ్చింది. ఈరోజు(శుక్రవారం) ప్రజాభవన్‌లో మెట్రో – ఆర్టీసీ కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, వివేక్, అజారుద్దీన్ పాల్గొన్నారు. సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు డబ్బులు ఇచ్చి మరీ వన్ డే ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం కొనుగోలు చేశారు. రేపు(శనివారం) ఉదయం 10 గంటలకు బేగంపేట నుంచి ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్ ద్వారా మెట్రోలో భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణం చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచలోనే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. భాగ్యనగరం దేశానికి దశదిశలా మారేలా చేస్తున్నామని చెప్పారు.



2

బీజేపీలో గూటికి సీరియల్

## ఆర్టిస్టులు.. ఆహ్వానించిన టీబీజేపీ చీఫ్

నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలత సహా పలువురు సీరియల్ ఆర్టిస్టులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ అధిష్టానం ఏం చేస్తుందో చూడాలి: విజయా రెడ్డి

హైదరాబాద్,

దానం నాగేందర్ ఎన్నిక చెల్లకపోతే తనను ఎమ్మెల్యే ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ నేత, పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తన వాదనను కోర్టు పూర్తిగా విశ్వసిస్తోందని అన్నారు. తనకు హైకోర్టుపై పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల పిటిషన్‌పై తీర్పు రాకుండా ఉప ఎన్నిక నిర్వహించకూడదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావించారు. తన పిటిషన్ పక్కన పెడితే కారణాలు ఏమిటని మళ్లీ తాను కోర్టుకు వెళ్తానని చెప్పారు. అయితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వస్తే అధిష్ఠానం ఏం చేస్తుందో చూడాలని విజయా రెడ్డి పేర్కొన్నారు.



2

## మహారాష్ట్రలో విషాదం.. ఈతకు వెళ్లి 8 మంది మృతి



2

## కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం: తలసాని శ్రీనివాస్ యాదవ్

# నీ ధైర్యసాహసాలకు దేశం గర్విస్తోంది..

## పైలట్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని మోదీ ఆకాంక్ష

ఇంటర్నెట్ డెస్క్:

ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో తీవ్రంగా గాయపడినా.. ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. శుక్రవారం వీడియో కాల్ ద్వారా మచ్చార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఘటన సమయంలో కాక్‌పిట్‌లో ఎదురైన పరిస్థితులను కెప్టెన్ ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన చూపించిన ధైర్యసాహసాలను మోదీ మరోసారి ప్రశంసించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**'ధైర్యం చూపకపోతే.. 170 మంది ప్రాణాలు పోయేవి': మచ్చార్**

వీడియో కాల్‌లో ప్రధాని మోదీతో మాట్లాడిన సందర్భంగా ఘటనకు సంబంధించిన తన అనుభవాన్ని మచ్చార్ వివరించారు. 'ఆ సమయంలో నేను నా ప్రాణాల కోసం పోరాడుతున్నాను. కానీ నేను ధైర్యం చూపకపోతే 170 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతారని అర్థమైంది' అని ప్రధానికి చెప్పినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడినప్పటికీ మచ్చార్ కాక్‌పిట్ తలుపును తెరవగలిగారు. దీంతో సిబ్బంది, ప్రయాణికులు లోపలికి ప్రవేశించి పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు అవకాశం లభించింది.

**భారత్ గర్విస్తోంది: ప్రధాని మోదీ**

మచ్చార్ చూపిన ధైర్యాన్ని ప్రధాని మోదీ మరోసారి ప్రశంసించారు. అంతకుముందు ఎక్స్ వేదికగా స్పందించిన మోదీ.. కెప్టెన్ స్మిత్ మచ్చార్‌ను "హీరో"గా అభివర్ణించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో తీవ్రంగా గాయపడినా ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ఆయన చూపిన ధైర్యం, పట్టుదలను కొనియాడారు. ఆయన సాహసం వందలాది ప్రాణాలను కాపాడిందని పేర్కొంటూ.. "కెప్టెన్ మచ్చర్ పట్ల భారత్ గర్విస్తోంది" అని అన్నారు. అంతకుముందు గురువారం మచ్చార్ భార్య, తల్లిదండ్రులతోనూ మోదీ మాట్లాడారు. మచ్చార్, ఆయన కుటుంబానికి భారత దౌత్య కార్యాలయాల నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**9/11 తరహా విషాదాన్ని భారతీయుడు అడ్డుకున్నారు: ప్రధాని మోదీ**

ఢిల్లీలో గురువారం జరిగిన యూపీఎస్సీ శతాబ్ది వేడుకల్లోనూ ప్రధాని మోదీ ఈ ఘటనను ప్రస్తావించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత కెప్టెన్ స్మిత్ అద్భుతమైన సహనం, సమయస్ఫూర్తి, ధైర్యాన్ని ప్రదర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా.. ఒక భారతీయుడు 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నారు" అని మోదీ పేర్కొన్నారు. బుధవారం ఫ్లైదుబాయ్ విమానం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తుండగా కాక్‌పిట్‌లో కెప్టెన్, కో-పైలట్ మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో మచ్చర్ తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో సుమారు 34 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న బోయింగ్ 737 విమానం నిమిషానికి దాదాపు 23 వేల అడుగుల వేగంతో కిందకు దిగింది. అనంతరం సుమారు 15,600 అడుగుల వద్ద విమానం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు సమాచారం. తీవ్ర గాయాలతో ఉన్నప్పటికీ మచ్చార్ కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని టబుక్‌కు మళ్లించారు.

# ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశాం

అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ

ఈ పాసుతో సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చు

బస్సు - మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదు

25 లక్షలకు పైగా ప్రయాణికులకు పాసుతో ప్రయోజనం

4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం

మెరుగైన లాస్ట్‌మైల్ కనెక్టివిటీపై తాము ఫోకస్ పెట్టాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,

హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో ఉమ్మడి కామన్ ట్రావెల్ పాస్ ఈరోజు (శుక్రవారం) నుంచి అందుబాటులోకి వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ చేస్తారని వెల్లడించారు. ఈ పాసుతో ా== పరిధిలోని సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చని చెప్పుకొచ్చారు. ఈ కామన్ పాసుపై సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. పరిధిలోని సిటీ బస్సుల్లో ఈ పాస్ చెల్లుబాటవుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బస్సు - మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదని తెలిపారు. 25



లక్షలకు పైగా బస్సు ప్రయాణికులకు ఈ కామన్ పాసుతో ప్రయోజనం ఉంటుందని చెప్పుకొచ్చారు. 4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. మెరుగైన లాస్ట్‌మైల్ కనెక్టివిటీపై తాము ఫోకస్ పెట్టామని అన్నారు. ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశామని తెలిపారు. హైదరాబాద్‌ను 'ఫాస్టెస్ట్ సిటీస్'లో ఒకటిగా మార్చడమే జఖ=జు లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఆర్టీసీ బస్ - మెట్రో రైల్ కలిపి రోజు, నెల వారి పాసులను సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ జారీ చేసింది. ఆర్టీసీ మెట్రో రైల్ జాయింట్ పాసుతో ఆర్టీసీ బస్సు, మెట్రో రైల్లో ప్రయాణించే సదుపాయం కల్పించింది. రోజు వారి పాస్ రూ.400, నెల వారి పాస్ రూ.8500 ఖరారు చేసింది. ఆర్టీసీ బస్సుల్లో ఆన్‌లైన్ టికెటింగ్‌ను ప్రభుత్వం తీసుకువచ్చింది. కండక్టర్‌తో పని లేకుండా మొబైల్లోనే టికెట్ పొందే సదుపాయం కల్పించింది. ఫిజికల్ టికెట్ అవసరం లేకుండా మొబైల్లోనే టికెట్ పొందే సదుపాయం తీసుకువచ్చింది. వారం రోజుల పాసును సైతం ఆర్టీసీ తీసుకువచ్చింది. మీ టికెట్ యాప్ ద్వారా మొబైల్లోనే రోజు వారి టికెట్, డే పాస్, వారం, నెల వారి బస్ పాసులను పొందే సదుపాయాన్ని రాష్ట్ర సర్కార్ కల్పించింది.

# ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్.. ఈసీ కీలక ఆదేశాలు

ఢిల్లీ,

ఓటర్ల జాబితాలో పేరు లేకపోతే.. ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా భారత ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. ా×= ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు.. కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంపిక చేసిన వర్గాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించింది. ఇందులో భాగంగా తొలిసారి ఓటు హక్కు పొందనున్న యువతతో పాటు గతంలో ఓటర్ల జాబితాలో పేరు ఉండి ప్రస్తుతం కనిపించని వారు.. ఇప్పటివరకూ ఓటరుగా నమోదు కాకుండా మిగిలిపోయిన అర్హులను గుర్తించనున్నారు. ఈ ప్రక్రియలో పాత ఓటర్ల వివరాలను పరిశీలించడంతో పాటు కొత్తగా అర్హత సాధించిన వారిని కూడా జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని జుజ× స్పష్టం చేసింది. దీంతో ఓటర్ల జాబితాలో అర్హులైన వారి వివరాలు తప్పకుండా ఉండేలా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు (దీూా) కీలక పాత్ర పోషించనున్నారు. వారు నేరుగా ఇళ్లకు వెళ్లి అర్హులైన వారిని గుర్తించి.. అవసరమైన వారికి ఫారమ్-6 దరఖాస్తులు పూర్తి చేయించనున్నారు. ప్రతి వారం కనీసం 20 నుంచి 25 మంది అర్హులను పరిశీలించేలా దీూాలకు సూచనలు జారీ చేశారు. ప్రక్రియలో పారదర్శకత కోసం దీూాలు సిద్ధం చేసే జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు (దీూా) అందించాలని జుజ× ఆదేశించింది. మరోవైపు నిరాశ్రయులు, కార్మిక కాలనీలు, అంచున ఉన్న వర్గాలు నివసించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక బూత్ స్థాయి శిబిరాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా చర్యలు చేపట్టనున్నారు.

# మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి కామన్ పాస్..

## భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరణ

హైదరాబాద్,

భాగ్యనగరంలో మెట్రో, ఆర్టీసీ సేవలకు కామన్ పాస్ అందుబాటులోకి వచ్చింది. ఈరోజు(శుక్రవారం) ప్రజాభవన్‌లో మెట్రో - ఆర్టీసీ కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, వివేక్, అజారుద్దీన్ పాల్గొన్నారు. సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు డబ్బులు ఇచ్చి మరీ వన్ డే ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం కొనుగోలు చేశారు. రేపు(శనివారం) ఉదయం 10 గంటలకు బేగంపేట నుంచి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ ద్వారా మెట్రోలో భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణం చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచలోనే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. భాగ్యనగరం దేశానికి దశదిశలా మారేలా చేస్తున్నామని చెప్పారు.

**మోస్ట్ లివబుల్‌సిటీగా హైదరాబాద్..**

హైదరాబాద్ మహా నగరంలో ప్రస్తుతం రూ.52,000 కోట్ల పనులు జరుగుతున్నాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఫేజ్ -2 లో రూ.38,000 కోట్ల మెట్రో పనులు చేపడుతున్నామని చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్ 366 కి.మి లతో... రూ.30, 627 అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 21 రేడియల్ రోడ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని అన్నారు. మూసి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. హైదారాబాద్‌లో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే తిప్పాలని చూస్తున్నామని, ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాం: మంత్రి పొన్నం**

ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీపై పెరిగిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం తగ్గుతాయన్నారు. ఆర్టీసీ, మెట్రో, ఆటో సేవలను సమన్వయం చేసి ప్రజలకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఫస్ట్ మైల్ - లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.

**ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం**

ఆటో డ్రైవర్లు కూడా ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని పొన్నం పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు, జీవనోపాధి, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందన్నారు. దాదాపు 12 ఏళ్లుగా పెరగని ఆటో ఛార్జీలపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలన చేస్తోందని తెలిపారు. ప్రజలపై అదనపు భారం పడకుండా, ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా ఛార్జీలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని వెల్లడించారు.

ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యం

విజన్ - 2047లో ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యమని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. భవిష్యత్తుతరాలకు అనుగుణంగా సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తామన్నారు. ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ సేవలను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని రవాణా సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా.. రవాణా రంగ కార్మికులకు మెరుగైన సంక్షేమం ఇదే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం: తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్,

బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చుని.. సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్.. సిద్దిపేటలో కూడా సభ పెడతానంటున్నారని అన్నారు. సిద్దిపేట సభ తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని ప్రకటించారు. సిరిసిల్ల సభతో రేవంత్‌కు వచ్చిన మైలేజ్ కంటే నష్టమే ఎక్కువన్నారు. తాము కొడంగల్‌లో పెట్టే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పడతాయని తలసాని అన్నారు. ఖైరతాబాద్ బైపోల్స్‌లో వంద శాతం బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారటంతో దానం నాగేందర్‌పై ఖైరతాబాద్ ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకోని వారు కూడా బైపోల్స్‌లో కసితో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఉపఎన్నిక పరిస్థితి వేరని చెప్పుకొచ్చారు. డబ్బులు ఇచ్చినా ఈసారి ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. 'అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసేంత సీన్ మేము ఏం చేశాం? బయట జరిగిన గొడవకు స్పీకర్‌కు ఏం సంబంధం' అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# బీజేపీలో గూటికి సీరియల్ ఆర్టిస్టులు.. ఆహ్వానించిన టీబీజేపీ చీఫ్

హైదరాబాద్,

నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలత సహా పలువురు సీరియల్ ఆర్టిస్టులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అక్రమ సంపాదనల విషయంలో ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంపాదించుకోవడం కాదు.. అసలు ప్రజలేం సంపాదించుకున్నారో ఎప్పుడైనా చెప్పారా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టా బయట పెడతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా.. ఒక్కరినైనా జైలుకు పంపలేదు.



అవినీతికి పాల్పడడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం కట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది. తమ సమస్యను పరిష్కరించాలని గాంధీ భవన్ వద్ద ధర్నా చేస్తున్న టీచర్లను అరెస్ట్ చేసింది. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులను పట్టించుకోవాలి. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరిస్తోంది' అని అన్నారు.

# మహారాష్ట్రలో విషాదం.. ఈతకు వెళ్లి 8 మంది మృతి

ఇంటర్‌నెట్ డెస్క్:

ఈత సరదా 8 మంది ప్రాణాలను బలి తీసుకుంది. సముద్రంలో సరదాగా ఈత కొడుతున్న విద్యార్థులు ఒక్కసారిగా అలలకు కొట్టుకుపోయారు. చివరకు ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పుణెలోని అళందిలో ఓ కోచింగ్ సెంటర్‌కు చెందిన 11, 12వ తరగతి విద్ష?ర్థులు.. రాయ్‌గఢ్ జిల్లాలోని దిఘీ సాగరిలో దివేగర్ బీచ్‌కు వెళ్లారు. మొత్తం 48 మంది వచ్చారు. వారిలో 25 మంది బాలురు, 17 మంది బాలికలు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. విద్యార్థుల్లో కొంతమంది బీచ్‌లో దిగి ఈత కొట్టడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వచ్చిన అలలు.. 8 మంది విద్యార్థులను సముద్రంలోకి ఈడ్చుకెళ్లాయి. దీంతో భయపడిపోయిన వారి స్నేహితులు బిగ్గరగా కేకలు వేశారు. తమ స్నేహితులు సముద్రంలో కొట్టుకుపోతుండగా నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. వారిని కాపాడాలని బిగ్గరగా అరిచారు.

## రంగంలోకి రెస్క్యూ టీం

విద్యార్థుల కేకలు విని టూరిస్టులు, స్థానికులు అప్రమత్తమయ్యారు. వాటర్ స్పోర్ట్స్‌కు చెందిన బహు సాలుంకె, ఆయన బృందం వెంటనే రంగంలోకి దిగారు. కొట్టుకుపోయిన విద్యార్థుల కోసం వారు తీవ్రంగా గాలించారు. అయినా కూడా విద్యార్థుల జాడ తెలియరాలేదు. అలాగే పోలీసులు కూడా బీచ్‌కు చేరుకుని స్థానికుల సాయంతో గాలింపు చేపట్టారు. కొన్ని గంటల తర్వాత విద్యార్థుల మృతదేహాలను కనుగొన్నారు. ఆ మృతదేహాలను సముద్రం నుంచి రికవరీ చేశారు. పోస్టుమార్టం కోసం మృతదేహాలను బోర్లి పంచతన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ కళ్ల ముందే స్నేహితులు చనిపోవడంతో విద్యార్థులు తీవ్రంగా విలపించారు. విహారయాత్ర విషాదంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# మహాత్మా గాంధీ సిద్ధంతాలను ఆచరించాలి - కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్, 02 (అక్షర కలం)**



జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు అందించిన మహనీయుడు, జాతిపిత ,మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి,ఘన నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. గాంధీ సిద్ధంతాలు, ఆశయాలను అందరూ ఆచరించాలని ఆ మహనీయుని దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. దేశానికి స్వతంత్ర్యం రావడానికి అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ఉపన్యాసలిస్తూ, పాదయాత్రలు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఆ మహనీయున్ని నిత్యం స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి

**జగిత్యాల సెప్టెంబర్ 2 (అక్షర కలం)**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం జగిత్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గజెంగి నందయ్య, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిల్ సభ్యులు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, అహింస, సత్యం, శాంతి మార్గాల్లో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరుస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పారిశుధ్యం కేవలం మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచగలమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను గుర్తించి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగిత్యాలను పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు గజెంగి నందయ్య మాట్లాడుతూ, మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా మార్గం ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరిస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని, రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు ఆవారి పవిత్ర, శివకేశరి బాబు, బదుగు పద్మ రాజేందర్, అల్లాల సరిత రమేష్ రావు, పంబాల సుజాత రాము, బొల్లారపు స్వప్న గిరిధర్, గాజుల లావణ్య మహేష్, దయాల చంద్రకళ శంకర్, దుమాల రాజ్ కుమార్, అయూబ్ ఖాన్, చీటి లక్ష్మీనారాయణ, ఖాజా కమలుద్దీన్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు జుంబర్తి శంకర్, మేక పవన్, ప్రవీణ్ రావు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ--శాస్త్రి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం: ఎస్పీ




**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

గాంధీ జయంతి, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గాంధీజీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారని తెలిపారు. మాదకద్రవ్యాలు, మద్యపానం లేని సమాజం, మహిళలకు భద్రత, గ్రామీణాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. లాల్ బహదూర్ శాస్త్రి "జై జవాన్--జై కిసాన్" నినాదంతో దేశ రక్షణలో సైనికులు, ఆహార భద్రతలో రైతుల పాత్రను చాటిచెప్పారని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను స్మరించుకోవడంతో పాటు వాటిని నిత్య జీవితంలో ఆచరించడమే వారికి నిజమైన నివాళి అని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వై. మొగిలయ్య, ఏఆర్ డీఎస్పీ నరేందర్ రావు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన.

**ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి**

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి.**

**జగిత్యాల,అక్టోబర్ 2: (అక్షర కలం)**





జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం, దాడుల కమిటీ సభ్యుడు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, హైదర్, రమణారెడ్డి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్, జగిత్యాల, మెట్పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, ధర్మపురి, కొడిమ్యాల, గొల్లపెల్లి, మల్యాల, సారంగాపూర్, బీర్పూర్ మండలాల ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, శశిధర్, బూరం సంజీవ్, అజీమ్, వినోద్, మల్లేశం, గోపి, వరప్రసాద్, గంగ మల్లయ్య, రాజకుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరీష్, నరేష్, సాజిద్ పాషా, గౌస్, శంకర్ గౌడ్, మనోజ్, యూనియన్ సీనియర్ నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా




**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గ్రామంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భగవంతు గాంధీజీ చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవమ్మ, భర్తన్ గౌడ్, రవీందర్ రెడ్డి, కర్ణాకర్, నారాయణరెడ్డి, మహబూబ్ వలి, మల్లప్ప, రామన్ గౌడ్, గ్రామ కార్యదర్శి రాఘవేంద్ర గౌడ్, అగ్రికల్చర్ ఆఫీసర్ భాష, ఆశా వర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మరికల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు :

**నారాయణపేట, అక్టోబర్, 02, అక్షర కలం;**



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఘన వేడుకలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ముందు ఉన్న గాంధీ విగ్రహానికి మరికల్ ఎస్సై రాంలాల్, వాణిజ్య వ్యాపార సంఘం అధ్యక్షుడు, వాణిజ్య సంఘం సభ్యులు ముందుగా పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. గాంధీ గారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరం ముందుండాలని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. శాంతి, సమానత్వం ఆయన ముఖ్య ఆయుధాలని, వాటిని గుర్తు చేసుకుంటూ జీవించాలని సూచించారు. గాంధీజీ బోధనల ప్రకారం అహింస, సత్యం, సరళ జీవనం పాటించి సమాజాన్ని మార్చుకోవాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, యువకులు తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనేలా కృషి చేయాలని నిర్వాహకులు కోరారు.

## మరికల్ గ్రామసభ: - విద్యుత్ స్తంభాల మరమ్మతుకు హామీ, - బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ :

**నారాయణపేట, అక్టోబర్, 02, అక్షర కలం:**



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో విద్యుత్ స్తంభాల మరమ్మతు, బాల్యవివాహాల నిర్మూలన, శానిటేషన్, మాంసం ధరల పెంపు వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, ఉపసర్పంచ్ ఖాజ, గ్రామ ప్రత్యేక అధికారి ఉషన్న, వార్డ్ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమైంది. కొన్ని వార్డుల్లో కరెంటు స్తంభాలు కూలిపోయే స్థితిలో ఉన్నాయని గ్రామస్తులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కూలిపోయే స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంగన్వాడీ, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి అధికారులు మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరి సహకారంతో బాల్యవివాహాలను నిర్మూలించి, "బాల్యవివాహ నిర్మూలన గ్రామం"గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. బాల్యవివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చేయిచేయి కలిపి ముందుకు సాగాలని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో శానిటేషన్ సంబంధిత సమాచారంపై కూడా చర్చించారు. మరికల్ గ్రామంలో మాంసం ధరలను పెంచే విషయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ధరలు పెంచారని ప్రజలు ఆరోపించారు. ఈ అంశంపై సమాచారం సేకరించి తదుపరి చర్యలు చేపడతామని గ్రామ ప్రత్యేక అధికారి ఉషన్న సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యం." -- ఎంపీ డీకే అరుణ :

**నారాయణపేట, అక్టోబర్, 02, అక్షర కలం;**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ గార్డెన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు, తమిళనాడు బీజేపీ సహ ఇంచార్జి డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, టీకాలు, పారిశుధ్యంపై అవగాహన కల్పించడంలో ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు ప్రాథమిక విద్య, ఆటల వాతావరణం కల్పిస్తున్నారని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఆర్థిక అవగాహన, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల సద్వినియోగంలో ఆర్పీల కృషిని అభినందించారు. వేతనాలు, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమని, 'వికసిత్ భారత్--2047' లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలంటే గ్రామాల అభివృద్ధి కీలకమని, ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరడంలో ఫ్రంట్‌లైన్ మహిళా సిబ్బంది సేవలు విలువైనవని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని, నారాయణపేటను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ఎంపీ, కలెక్టర్ కలిసి ఆశా, అంగన్‌వాడీ, ఆర్పీ, మహిళా సంఘాల ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల అధికారులు పాల్గొన్నారు.

## ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**రాయికల్, అక్టోబర్ 2(అక్షర కలం):**



తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బాలె శేఖర్, గౌరవ సలహాదారుగా మచ్చ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా జూపల్లి వేణుగోపాలరావు, కోశాధికారిగా దేశవేని జనార్ధన్, ఉపాధ్యక్షులుగా కైరం సత్యం గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మెట్టపల్లి మహేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా అత్తినేని శంకర్, ఇసాక్ అబ్రహం, సత్యనారాయణ, తిరుపతి, ఆఫీస్, సాదిక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు యాదగిరితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**రాయికల్, అక్టోబర్ 2(అక్షర కలం):**

రాయికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలో ని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం రాజేందర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాలను దేశ ప్రజలకు అందించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన చేసిన త్యాగాలు, ప్రజలను ఏకం చేసిన విధానం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. గాంధీజీ ఆశయాలైన సత్యం, అహింస, సామాజిక సమానత్వం, సోదరభావం, పేదల సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధీజీ చూపిన మార్గంలో నడవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం రాజేందర్ , 8వ వార్డు కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, సూదవేణి మురళి, ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్ , నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి - అచ్యుత్ రావు, గన్నె రాజారెడ్డి, కొత్తపెల్లి గోపాల్ ,బాపురపు నర్సయ్య,మహేందర్ బాబు ,గట్టి పెల్లి నరేష్ కుమార్ ,కటకం రాజేశం ,ఆడెపు లక్ష్మి నారాయణ , కొట్టూరి రవీందర్ రావు,కసావేని రాజేష్ మరియు స్థానిక ప్రజలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.



# గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02:**



జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి ఆచరణీయ సిద్ధాంతాలను అనుసరించి స్వతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, దేశ సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకత వంటి విలువలను పాటించాలని, గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# జయహో స్మిత్ మచ్చార్!

దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో ఊహించని ప్రమాదం తప్పింది. గాల్లో ఉండగానే కో-పైలట్ కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైన భారత సంతతి కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. రక్తమోడుతున్నప్పటికీ కాక్‌పిట్ తలుపు తెరిచి, పెను విమాన ప్రమాదాన్ని నివారించి 174 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు. బోయింగ్ 737 మ్యాక్స్-8 విమానం గాల్లో ఉండగా, ఒమన్ జాతీయుడిగా భావిస్తున్న కో పైలట్ అకస్మాత్తుగా కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై కత్తితో దాడి చేశాడు. విమాన నియంత్రణ వ్యవస్థలను ధ్వంసం చేసి, విమానాన్ని కూల్చేందుకు అతను తీవ్రంగా ప్రయత్నించాడు. ఆ పెనుగులాటలో విమానం కేవలం 30 సెకన్లలోనే దాదాపు 14,000 అడుగుల కిందికి దూసుకువచ్చింది. తీవ్ర గాయాలపాలై కిందపడిపోతున్న సమయంలో కూడా కెప్టెన్ స్మిత్ చాకచక్యంగా కాక్‌పిట్ డోర్‌ను అన్‌లాక్ చేసి కేకలు వేశారు. విమానం తీవ్ర కుదుపులకు లోనవడం, అరుపులు వినిపించడంతో అప్రమత్తమైన ప్రయాణికులు, సిబ్బంది వెంటనే కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లారు.

కాక్‌పిట్‌లోకి చొరబడిన ప్రయాణికులలో యానివ్ అనే ఇజ్రాయెల్ ప్లంబర్ ప్రధాన పాత్ర పోషించారు. టీవీలో ప్రసారమయ్యే ఎయిర్ డిజాస్టర్స్ కార్యక్రమాలు చూసి విమానాల నియంత్రణపై ప్రాథమిక అవగాహన పెంచుకున్నట్లు చెప్పిన యానివ్, ఇతర ప్రయాణికులతో కలిసి విధ్వంసానికి పాల్పడుతున్న కో-పైలట్‌ను కుర్చీ నుంచి వెనక్కి లాగి బంధించారు. అదే విమానంలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు పైలట్లు, భద్రతా సిబ్బంది వెంటనే కాక్‌పిట్ నియంత్రణను తమ చేతుల్లోకి తీసుకుని విమానాన్ని అదుపు చేశారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూక్ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. దాదాపు 8 గంటల నిరీక్షణ అనంతరం ప్రయాణికులను మరో ప్రత్యామ్నాయ విమానంలో టెల్ అవీవ్‌కు తరలించారు. గుజరాత్‌కు చెందిన స్మిత్ మచ్చార్ కమర్షియల్ ఏవియేషన్ రంగంలో పదేళ్లకు పైగా విశేష అనుభవం కలిగిన పైలట్. జూన్ 2011 నుండి 2022 వరకు దాదాపు 11 ఏళ్లపాటు భారత విమానయాన సంస్థ స్పైస్‌జెట్‌లో పనిచేశారు. జూన్ 2022లో డైరెక్ట్ ఎంట్రీ కెప్టెన్‌గా ఫ్లైదుబాయ్‌లో చేరారు. బోయింగ్ 737 విమానాల నిర్వహణ, భద్రతా ప్రమాణాల్లో ఆయన నిపుణుడు. వెలింగ్‌కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో పట్టా పొందారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్ ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, ఆయన కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భారత దౌత్య కార్యాలయం వెల్లడించింది. మచ్చర్‌కు కమర్షియల్ విమానయానంలో 13 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఫ్లైదుబాయ్‌లో చేరకముందు ఆయన 11 ఏళ్లకు పైగా స్పైస్‌జెట్‌లో పనిచేశారు. జూన్ 2011 నుంచి జూన్ 2022 వరకు స్పైస్‌జెట్‌లో విధులు నిర్వహించిన ఆయన సీనియర్ కమాండర్‌గా, లైన్ ట్రైనింగ్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 2020 నుంచి జూన్ 2022 వరకు లైన్ ట్రైనింగ్ కెప్టెన్‌గా ఇతర పైలట్లకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించారు. బోయింగ్ 737 విమానాలను 9,500 గంటలకు పైగా నడిపిన అనుభవం మచ్చర్‌కు ఉంది. జూన్ 2022 నుంచి ఫ్లైదుబాయ్‌లో కెప్టెన్‌గా పనిచేస్తూ దుబాయ్‌లో నివసిస్తున్నారు. అక్కడ కూడా పైలట్ల శిక్షణ, విమాన కార్యకలాపాల నిర్వహణలో ఆయన కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విమానయాన భద్రతా ప్రమాణాలు, నిబంధనల అమలు, క్లిష్ట పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకునే అనుభవం ఆయన కెరీర్‌లో భాగంగా ఉంది. ప్రస్తుతం సెప్టెంబర్ 30న జరిగిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. స్మిత్ మచ్చార్ ప్రదర్శించిన అద్భుత ధైర్యాన్ని ప్రపంచ నేతలు కొనియాడారు. ఓవల్ ఆఫీస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. "స్మిత్ చాలా తీవ్రమైన గాయాలపాలైనా సమయస్ఫూర్తితో వ్యవహరించి రియల్ హీరోగా నిలిచారు. ఇదొక అద్భుతమైన సంఘటన" అని అన్నారు. తీవ్రంగా గాయపడినా వెనకడుగు వేయకుండా ప్రయాణికులను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యానికి నా సెల్యూట్. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. స్మిత్‌ను అత్యంత నైపుణ్యం కలిగిన వీరుడిగా అభివర్ణిస్తూ, భారత్-ఇజ్రాయెల్-యూఏఈ తరఫున ఆయన క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్లు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి తెలిపారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. గురువారం ఉదయం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పంచుకున్న ప్రధాని.. కెప్టెన్ స్మిత్ మచార్‌ను హీరోగా అభివర్ణించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో తీవ్రంగా గాయపడినా, ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ఆయన చూపిన ధైర్యం, అచంచలమైన సంకల్పం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయన శౌర్యం వందలాది ప్రాణాలను కాపాడి, పెద్ద విషాదాన్ని నివారించిందని అన్నారు. కెప్టెన్ మచార్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మరోవైపు కాక్‌పిట్‌లో గొడవ జరుగుతున్న విషయం గుర్తించిన యానివ్.. వెంటనే అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. మరో ప్రయాణికుడితో కలిసి కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించారు. చివరకు లోపలికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు సహకరించారు. ఈ ఘటనలో యానివ్ షర్టుపై రక్తపు మరకలు కనిపించాయి. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విమానం సురక్షితంగా ఇజ్రాయెల్‌కు చేరుకున్న తర్వాత యానివ్ హయూన్ ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును కలిశారు. ఈ సందర్భంగా నెతన్యాహు అతన్ని అభినందించారు. 'చాలా గొప్ప పని చేశావు. నువ్వు హీరో' అంటూ ప్రశంసించారు. ఆ తర్వాత విమానంలో జరిగిన పరిణామాలను యానివ్ ప్రధానితో పంచుకున్నారు. విమానంలో లైట్లు ఆగిపోవడం, క్యాబిన్ పరిస్థితుల్లో మార్పులు రావడం నుంచి కాక్‌పిట్‌లోకి వెళ్లే వరకు ఏం జరిగిందో వివరించారు. విమానం ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా లైట్లు ఆఫ్ అయ్యాయని ప్లంబర్ గా పనిచేస్తున్న హయూన్ తెలిపారు. అదే సమయంలో క్యాబిన్‌లోని గాలి పీడనంలో మార్పును గుర్తించడంతో విమానంలో ఏదో సమస్య తలెత్తిందని భావించి కాక్‌పిట్ వైపు వెళ్లాననీ చెప్పారు. తనతో పాటు మరో ప్రయాణికుడు కూడా అక్కడికి వచ్చాడని, అతను ఆ సమయంలో డ్యూటీ లేని ఓ పైలట్ అని తర్వాత తెలిసిందని హయూన్ చెప్పారు. కాక్‌పిట్ లోపల ఏదో ఘర్షణ జరుగుతున్నట్లు గుర్తించిన హయూన్, మరో ప్రయాణికుడు తలుపు తెరిచేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే కెప్టెన్ స్మిత్ మచ్చర్ గాయపడి స్పృహ కోల్పోయే పరిస్థితిలో ఉన్నారు. అయినప్పటికీ కెప్టెన్ మచ్చర్ కాక్‌పిట్ తలుపును అన్‌లాక్ చేశారు. తలుపు తెరుచుకున్న వెంటనే తామిద్దరూ లోపలికి వెళ్లినట్లు వివరించారు. లోపలికి వెళ్లినప్పుడు ఒక పైలట్ నేలపై పడి ఉండగా.. మరో వ్యక్తి విమానం కంట్రోల్స్ దగ్గర ఉన్నట్లు హయూన్ తెలిపారు. అతడే దాడికి పాల్పడిన వ్యక్తిగా భావించి వెంటనే అతడిని కంట్రోల్స్ నుంచి దూరంగా తీసుకెళ్లారు. విమానం ఎత్తు కూడా తగ్గుతున్నట్లు ఆ సమయంలో తనకు అనిపించిందని వివరించారు. విమానం అదుపు తప్పే పరిస్థితి కనిపించడంతో హయూన్ వెంటనే కంట్రోల్ స్టిక్స్‌ను పట్టుకున్నారు. 'కంట్రోల్ స్టిక్స్‌ను నా చేతులతో పట్టుకుని వెనక్కి లాగాను. ఆ తర్వాత విమానం మళ్లీ సాధారణ ఎత్తుకు చేరుకుంటున్నట్లు అనిపించింది' అన్నారు. విమానం ఎలా అదుపులోకి తీసుకురావాలో తనకు ప్రత్యేక శిక్షణ లేకపోయినా.. గతంలో చూసిన టీవీ కార్యక్రమంలో విమాన ప్రమాదాల సమయంలో పైలట్లు ఎలా స్పందిస్తారో చూసిన విషయాలు గుర్తొచ్చాయని హయూన్ తెలిపారు. కాక్‌పిట్‌లో జరిగిన ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విమానంలో అసలు ఏం జరిగింది? ఈ ఘటనకు కారణమేంటి? అనే విషయాలపై పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనా కెప్టెన్ స్మిత్ మచ్చర్ చేసిన సాహసాన్ని యావత్ ప్రపంచం కొనియాడుతుంది. నిజంగా కెప్టెన్ స్మిత్ మచ్చర్ కు హాట్సాఫ్ చెప్పాల్సిందే.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**మందమర్రి, అక్టోబర్ 02 అక్షర కలం:**



భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, ప్రముఖ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. జై జవాన్ – జై కిసాన్ నినాదంతో ప్రజల్లో ఎనలేని స్ఫూర్తిని నింపారని, నిరాడంబరతకు ఆయన మారుపేరుగా నిలిచారని కొనియాడారు. దేశానికి శాస్త్రి అందించిన నిస్వార్థ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజకుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ప్రతినిధులు జావిద్ పాషా, పృథ్వి, సాయి నాగరాజ్ లు పాల్గొన్నారు.

## పట్టణంలో భారీ కొండచిలువ కలకలం

**మందమర్రి, అక్టోబర్ 02 అక్షర కలం:**

పట్టణంలోని సింగరేణి సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ లో కొండచిలువ గురువారం కలకలం సృష్టించింది. గురువారం రాత్రి సింగరేణి కార్మికుడు క్వార్టర్ బయటకు రాగా, ఇంటి ఆవరణలో భారీ కొండచిలువ ప్రత్యక్షం కావడంతో కుటుంబ సభ్యులు భయంతో భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న పాములు పట్టడంలో అనుభవం ఉన్న నన్నపురాజు చంద్రశేఖర్ వెంటనే అక్కడికి చేరుకొని, చాకచక్యంగా కొండచిలువను పట్టుకున్నాడు. కొండచిలువ సుమారు 6 నుంచి 7 అంగుళాల వెడల్పు, 40 నుంచి 50 కిలోల బరువు ఉన్నట్లు తెలిపారు. అనంతరం కొండచిలువను జనావాసాలు లేని ప్రాంతానికి సురక్షితంగా తరలించారు. క్వార్టర్ల చుట్టూ చెట్లు, గుబురుగా పెరిగిన పొదలు, ఖాళీ ప్రదేశాలు ఉండటంతో పాములు సంచరించేందుకు అనుకూలంగా మారాయని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. కార్మిక కుటుంబాలు, చిన్నారుల భద్రతను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, క్వార్టర్ల పరిసరాల్లో పెరిగిన చెట్లు, పొదలు, చెత్తను వెంటనే తొలగించి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు.



## ఆటో డ్రైవర్లు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### సైడ్ మిర్రర్లు సరిగ్గా అమర్చుకోవాలి పట్టణ ఎస్ఐ గోపతి నరేష్

**మందమర్రి, అక్టోబర్ 02 అక్షర కలం:**



ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతీ ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపతి నరేష్ మాట్లాడుతూ, వాహనాలకు ఉండే సైడ్ మిర్రర్లను లోపలికి ముడిచి ఉంచడం, సరిగ్గా లేకపోవడం వల్ల వెనుక నుంచి వచ్చే వాహనాలు కనిపించక తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, సైడ్ మిర్రర్లు ఎల్లప్పుడూ బయటికి, వెనుక వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా అమర్చుకోవాలని ఆదేశించారు. ఆటోకు రెండు వైపులా ఉన్న సైడ్ మిర్రర్లను మూసివేయకుండా, లోపలి వైపునకు తిప్పకుండా, వెనుక ట్రాఫిక్ స్పష్టంగా చూసేలా మాత్రమే ఉంచాలని సూచించారు. మలుపు తీసుకునే సమయంలో, ఓవర్ టేక్ చేసే సమయంలో సైడ్ మిర్రర్లు చాలా కీలకమని, వీటిని సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువ అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, సైడ్ మిర్రర్లు లేకుండా, వాటిని సరిగ్గా ఉపయోగించని వాహనదారులపై, ఆటోలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లందరూ సురక్షితమైన ప్రయాణానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల నిర్వహణ

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02:**



గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులు గుర్తించి చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా ఏర్పాటుచేసిన గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ఈ గ్రామసభలలో గ్రామాభివృద్ధి, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీబీ-జీ రామ్ జీ పథకానికి సంబంధించిన నూతన మార్గదర్శకాలు, ఉపాధి హామీ పనుల ప్రణాళిక, గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. గతంలో ఉపాధి హామీ పథకంగా అమలైన కార్యక్రమం ప్రస్తుతం వీబీ-జీ రామ్‌జీ పథకం కింద అమలవుతుందని తెలిపారు. గ్రామసభలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి పనుల నిర్వహణకు అవసరమైన తీర్మానం చేయాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని వాటర్ హార్వెస్టింగ్, చెక్‌డ్యామ్‌లు, ఫీడర్ ఛానళ్ల శుభ్రత, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ భవనం వద్ద వర్షపు నీటిని సంరక్షించే నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి, ఇంటి నుంచి వెలువడే వాడుక నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల పారిశుద్ధ్యంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతుందని వివరించారు. జాబ్‌కార్డు కలిగిన కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించడం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆదాయం లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు సమకూరుతాయని, నిధులను గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ఉపాధి, నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, జీవనోపాధి మౌలిక వసతుల అభివృద్ధికి గ్రామసభల ద్వారా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. సుమారు 14.30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గోదావరి పుష్కర ఘాట్, సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే అభివృద్ధి పనులు, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రాంతాలను పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, పారిశుద్ధ్యం, త్రాగునీరు తదితర సౌకర్యాల కల్పనకు సంబంధించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విబిజి రామ్ జి పథకంలో గుర్తించిన 375 రకాల పనులలో గ్రామానికి అవసరమైన పనులను గ్రామసభ ద్వారా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ప్రణాళిక రూపొందించాలని, ఉపాధి కల్పనతో పాటు గ్రామంలో శాశ్వత సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణ, నీటి నిల్వలు, నీటి వనరుల అభివృద్ధికి సంబంధించిన పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలోని గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల, వేలాల సర్పంచ్ లు బల్ల వెంకటేష్, దేగ స్వప్న, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబుకు జాతీయ స్థాయి పురస్కారం

**జమ్మికుంట, అక్టోబర్ 02 ( అక్షర కలం ):**




సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్‌లో, జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు ప్రతిష్టాత్మక "సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్" అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సిగ్మా అకాడమీ ప్రధాన కార్యదర్శి కోరముళ్ళ జనార్ధన్, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంసీ శేఖర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. దీనికితోడు, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సిగ్మా అకాడమీ నిర్వహించనున్న ఫోటోగ్రఫీ ప్రదర్శనకు గాను, రాంబాబు "సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెంట్ ఎగ్జిబిటర్" అవార్డును కూడా సొంతం చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ఫోటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతున్న రాంబాబు, గిరిజనులు, ఆదివాసీల జీవనశైలి, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు, ప్రకృతి రమణీయతలను తన కెమెరా కంటితో ఆవిష్కరించడంలో ప్రత్యేక శైలిని చాటుకుంటున్నారు. గతంలో 2007, 2010లలో లంబాడీ జీవనశైలి చిత్రాలతో జిల్లా స్థాయిలో, 2011లో వరంగల్ రాష్ట్రస్థాయి పోటీల్లో, 2016 ఖమ్మం జాతీయ ఫోటో వర్క్‌షాప్ పర్యాటక విభాగంలో ద్వితీయ స్థానం పొందిన ఆయన, ఇటీవల కేబీఆర్ పార్కులో అటవీ శాఖ నిర్వహించిన "కెమెరా కళ్ళు" పోటీల్లో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి, 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ పోటీల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో తృతీయ బహుమతి సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రాంబాబును పలువురు ఫోటోగ్రాఫర్లు, స్థానికులు అభినందించారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులే

### గ్రామ పాలనాధికారుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను!

### ఆయా డిమాండ్లు పరిష్కారమయ్యేలా మా వంతుగా కృషి చేస్తాం

### జీపీవోల ప్రథమ మహాసభలో నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులేనని డీసీసీ మాజీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారిదే కీలక పాత్ర అని ఆమె వివరించారు. గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ, సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రథమ మహాసభకు డీసీసీ మాజీ అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించి వీఆర్వో వ్యవస్థను నాశనం చేసిందన్నారు. వాళ్లు చేసే భూ అక్రమాలు వెలుగులోకి రావద్దని ఉద్దేశంతోనే వీఆర్వో వ్యవస్థను తొలగించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే, తిరిగి వారి సేవలను వినియోగించుకునేలా గ్రామ పాలనాధికారులుగా నియమించారని ఆమె గుర్తు చేశారు. రానున్న రోజుల్లోనూ వారిని మరింత ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కొన్ని డిమాండ్లను నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా ఈ డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని ఆమె హామీ ఇచ్చారు. వాటి పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మల్లారం అర్జున్, విజయ్, రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం. చిరంజీవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వీ రాజ్, జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# జట్టులోని వాతావరణం నచ్చకనే కోహ్లీ రిటైర్మెంట్

## మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌పై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. జట్టులోని వాతావరణం నచ్చకనే రిటైర్మెంట్ ప్రకటించాడని అభిప్రాయపడ్డాడు. గతేడాది తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ ఆకస్మికంగా తప్పుకున్నాడు. అతని నిర్ణయం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అనేక సందేహాలకు తావిచ్చింది. తన నిర్ణయానికి ముందే విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ ఆడాడు. టెస్ట్ క్రికెట్‌లో కొనసాగేందుకు ఆసక్తి చూపించాడు. కానీ అంతలోనే ఏమైందో ఏమో తెలియదు కానీ.. సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. మానసిక ఒత్తిడితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పలు ఇంటర్వ్యూల్లో కోహ్లీ చెప్పాడు. తాజాగా కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. పరోక్షంగా గంభీర్‌పై ఆరోపణలు గుప్పించాడు.' టెస్ట్ రిటైర్మెంట్ గురించి విరాట్ కోహ్లీ ఇంటర్వ్యూలు చూసినప్పుడు నాకు ఒక విషయం అర్థమైంది. అతని ముఖంలో కొంత నిరాశ కనిపించింది. ఫామ్ బాగాలేకపోయినా.. అతను విరాట్ కోహ్లీ. వన్డేల్లో కూడా అతను ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. అతని ఇంటర్వ్యూలను బట్టి చూస్తే.. జట్టు వాతావరణం నచ్చకనే రిటైర్మెంట్ ప్రకటించినట్లు అనిపిస్తోంది. జట్టులో విరాట్ కోహ్లీకి తగిన ప్రాధాన్యత, మద్దతు లభించడం లేదని అతను భావించినట్లు అనిపించింది. అతను గనుక కొనసాగించి ఉంటే.. కచ్చితంగా పూర్వ వైభవం అందుకునేవాడని నా అభిప్రాయం. రీఎంట్రీకి అతను పెట్టింది పేరు.'అని కైఫ్ అభిప్రాయపడ్డాడు. టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగుల మైలురాయి అందుకోకూండానే విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడు. మరో 770 పరుగులు చేస్తే ఈ ఫీట్ సాధించేవాడు. తన కెరీర్‌లో 123 టెస్టులు ఆడిన కోహ్లీ 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలతో పాటు 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2011లో వెస్టిండీస్‌తో టెస్ట్ క్రికెట్ ప్రారంభించిన కోహ్లీ.. కెరీర్ ఆరంభంలో తడబడ్డాడు. జట్టులో కూడా చోటు కోల్పోయాడు. 2011–12 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో సత్తా చాటాడు. 2014లో ధోనీ వారుసుడిగా టెస్ట్ బాధ్యతలు అందుకున్నాడు. కోహ్లీ సారథ్యంలో భారత్ 68 మ్యాచ్‌లు ఆడి 40 విజయాలు సాధించింది. భారత మోస్ట్ సక్సెస్‌ఫుల్ టెస్ట్ కెప్టెన్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ కన్నా ముందు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాడు.







# మహిళల ట్రాప్ షూటింగ్‌లో భారత్‌కు తొలి వ్యక్తిగత స్వర్ణం!

ప్రస్తుత సీజన్‌లో భారత శిబిరంలో నెలకొన్న వ్యక్తిగత విభాగపు స్వర్ణ పతక లోటును భర్తీ చేస్తూ స్టార్ షూటర్ నీరూ దండా చరిత్ర సృష్టించారు. మహిళల ట్రాప్ షూటింగ్ వ్యక్తిగత విభాగంలో తిరుగులేని ప్రదర్శనతో అగ్రస్థానంలో నిలిచిన ఆమె, బంగారు పతకాన్ని ముద్దాడారు. ఈ విజయంతో 2026 ఆసియా క్రీడల్లో భారత్‌కు ఐదో స్వర్ణ పతకం లభించినట్లయింది. లక్ష్యాన్ని గురిచూసి కొట్టడంలో అద్భుత నైపుణ్యాన్ని కనబరిచిన నీరూ దండా ఫైనల్స్‌లో ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. అంతకుముందు జరిగిన మహిళల ట్రాప్ షూటింగ్ టీమ్ ఈవెంట్‌లోనూ నీరూ రజత పతకం సాధించిన భారత జట్టులో సభ్యురాలిగా ఉన్నారు. ఆషిమా అహ్లావత్, మనీషా కీర్‌లతో కూడిన భారత త్రయం అద్భుత సమన్వయంతో రజతాన్ని కైవసం చేసుకోగా, వ్యక్తిగత విభాగంలో నీరూ ఏకంగా స్వర్ణాన్ని సాధించి తన పతక స్థాయిని పెంచుకున్నారు. ఈ క్రీడల్లో అంతకుముందు భారత్ సాధించిన నాలుగు స్వర్ణాలు కూడా జట్టు విభాగాల్లోనే వచ్చాయి. మహిళల క్రికెట్ ఫైనల్ పోరులో హర్మన్‌ప్రీత్ సేన సాధించిన చారిత్రక విజయం దేశానికి తొలి పసిడిని అందించగా, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సురుచి సింగ్, కమల్‌జీత్ జంట రెండో బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. ఇక సంప్రదాయ క్రీడ కబడ్డీలో పురుషుల, మహిళల జట్లు రెండూ ఎదురులేని ఆధిపత్యంతో బంగారు పతకాలను భారత్ ఖాతాలో చేర్చాయి. ఇప్పటివరకు వచ్చిన పసిడి పతకాలన్నీ టీమ్ ఈవెంట్స్‌లోనే కావడం గమనార్హం. అయితే నీరూ దండా సాధించిన ఈ విజయంతో వ్యక్తిగత విభాగంలోనూ భారత్‌కు స్వర్ణ బోణీ పడింది. ఈ విజయంతో పతకాల పట్టికలో భారత స్థానం మరింత మెరుగైంది. భారత్ ఒక స్థానం ముందుకు ఎగబాకి ప్రస్తుతం 11వ స్థానానికి చేరుకుంది. భారత్ ఖాతాలో ఇప్పటివరకు 5 స్వర్ణాలు, 21 రజతాలు, 21 కాంస్య పతకాలు కలిపి మొత్తం 47 పతకాలు చేరాయి. వ్యక్తిగత విభాగంలో చారిత్రక స్వర్ణం అందించిన నీరూ దండాపై దేశవ్యాప్తంగా క్రీడా వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA




# ఆసక్తికరంగా 'ప్రహార్' ట్రైలర్!

బాలీవుడ్ ప్రముఖ నటుడు రాజ్ కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ప్రహార్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఉజ్వల్ నికమ్' . దేశాన్ని షాక్‌కి గురిచేసిన ముంబై ఉగ్రరూప దాడుల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. దేశం గర్వించదగ్గ ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. ముఖ్యంగా 26/11 ముంబై ఉగ్రదాడి సమయంలో అజ్మల్ కసబ్ కేసుకు సంబంధించి ఆయన చేపట్టిన సాహసోపేతమైన వాదనలు, కోర్టు రూమ్ డ్రామా మరియు ఆయన వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ బయోపిక్‌లో ఉజ్వల్ నికమ్ పాత్రలో టాలెంటెడ్ యాక్టర్ రాజ్ కుమార్ రావు తన నటనతో మెప్పించనున్నారు. ఆయన సరసన వామికా గబ్బి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, జైదీప్ అహ్లావత్, సికందర్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అవినాష్ అరుణ్ ధవారే ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ మ్యాడాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేష్ విజన్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.




# విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న 'ది ప్యారడైజ్' టీమ్!

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని టాలీవుడ్ నేచురల్ స్టార్ నానితో పాటు 'ది ప్యారడైజ్' చిత్ర యూనిట్ దర్శించుకున్నారు. సినిమా సక్సెస్ కావడంతో పాటు, ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనకు కృతజ్ఞతగా టీమ్ అంతా కలిసి విజయవాడకు పయనమయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా ఇటీవల భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచి బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. తొలి రోజే రూ.80 కోట్లకు పైగా వసూలు చేసి నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా 'ది ప్యారడైజ్' సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం ఈ సినిమా రూ.200 కోట్ల క్లబ్ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో విజయవాడ చేరుకున్న నానికి ఆలయ అధికారులు మరియు వేద పండితులు ఘన స్వాగతం పన్నారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరియు చిత్ర బృందం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు నానికి వేదాశీర్వచనం అందించి, అమ్మవారి శేషవస్త్రాలు మరియు తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయకిగా నటించగా, మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో ప్రేక్షకులను అలరించారు.




# ఓటీటీకి 'పూజా మేరీ జాన్'

ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై ఒక వైపున క్రైమ్ థ్రిల్లర్ జోనర్ కి సంబంధించిన కథలు దూసుకుపోతుంటే, మరో వైపున కోర్టు రూమ్ డ్రామాలు తమ జోరును కొనసాగిస్తున్నాయి. క్రైమ్ ను .. సస్పెన్స్ ను టచ్ చేస్తూ కోర్టు రూమ్ డ్రామాలు ఉండటం ఈ కాన్సెప్ట్ లకు కలిసొస్తుంది. బలమైన కథ .. కథనం కలిగిన కంటెంట్ కి ప్రేక్షకుల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది. నిడివి ఎక్కువగా ఉన్నప్పటికీ వాళ్లు ఈ తరహా కంటెంట్ పట్ల ఆసక్తిని కనబరుస్తున్నారు. స్త్రీ ప్రధానమైన పాత్రలతో ఈ తరహా కంటెంట్ రూపొందుతుండటం ప్రత్యేకంగా కనిపిస్తోంది. అలా స్త్రీ ప్రధానమైన రెండు పాత్రల చుట్టూ తిరిగే కథలో ఒక సినిమా రూపొందింది. ఆ సినిమా పేరే 'పూజా మేరీ జాన్'. అక్టోబర్ 2వ తేదీ నుంచి 'జీ 5'లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ సినిమాలో పూజ పాత్రను మృణాళ్ ఠాకూర్ పోషించారు. ఈ పాత్ర ను కేంద్రబిందువుగా చేసుకునే ఈ కథ నడుస్తుంది.




# జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

**--టి యు డబ్ల్యూ జే (ఐజేయు) డిమాండ్**




**అక్షరకలం బిబినగర్**

?జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజే ( టి యు డబ్ల్యూ జే - ఐజెయు ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎంబ నరసింహులు డిమాండ్ చేశారు. ఐజేయూ పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజర్నలిస్టులకు రక్షణ చట్టం, నూతన వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు. అలాగే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, అక్రిడేషన్ కార్డులు కేటాయించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని మరియు రద్దయిన రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డి, ప్రజాప్రతినిధులు మరియు యూనియన్ నాయకులు కరుణాకర్, నరసింహ చారి, జహంగీర్ పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**యాదాద్రిభువనగిరి అక్షరకలం**

భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశానికి ఆయన అందించిన సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, ఆత్మ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి పిఏసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చెరువుగట్టు కోనేరు సమీపంలో డ్రైనేజీ మురుగు నీరు

**--పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులకు తీవ్ర నిరాశ.. పారిశుద్ధ్యంపై ఆగ్రహం**

**అక్షరకలం నార్కెట్ పల్లి**

తెలంగాణ శ్రీశైలంగా పేరొందిన చెరువుగట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రంలో పారిశుద్ధ్య నిర్వహణపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట ఉన్న కోనేరులోకి డ్రైనేజీ మురుగు నీరు చేరుతున్న ఘటన భక్తులను ఆవేదనకు గురిచేసింది. అక్టోబర్ 2 సెలవు దినం కావడంతో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో చెరువుగట్టుకు తరలివచ్చారు. ఈ క్రమంలో ఆలయం ఎదుటి కోనేరులో కొందరు భక్తులు పుణ్యస్నానాలు చేస్తుండగా, కోనేరులోకి డ్రైనేజీ పైపుల ద్వారా మురుగు నీరు చేరుతున్న విషయాన్ని గమనించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో డ్రైనేజీ పైపుల నుంచి మురుగు నీరు కోనేరులోకి చేరుతున్న దృశ్యాలు కనిపించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో భక్తిశ్రద్ధలతో దూర ప్రాంతాల నుంచి పుణ్యక్షేత్రానికి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరించాలని భావించే భక్తులకు ఇలాంటి పరిస్థితులు ఎదురవడం బాధాకరమని పలువురు పేర్కొన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రంలో కోనేరు వంటి పవిత్ర ప్రదేశంలోకి డ్రైనేజీ నీరు చేరకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. కోనేరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మురుగు నీటి ప్రవాహాన్ని పూర్తిగా అరికట్టి, భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# తక్షణమే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**--టియుడబ్ల్యూజే ( ఐజేయు)జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**




ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టి యు డబ్ల్యూ జే ( ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. ఐజేయు పిలుపుమేరకు నల్లగొండలోటి యూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం రామగిరి సెంటర్లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇల్లా స్థలాలతోపాటు ఇల్లు కేటాయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే హెల్త్ కార్డులు అందించి జర్నలిస్టులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. అశ్వక్ అహ్మద్. అబ్బోజు మదనాచారి చిన్న పత్రికల జిల్లా అధ్యక్షుడు, పిట్టల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి, దోటి శ్రీనివాస్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి, మాదరి యాదగిరి జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు, వంగాల శ్రీనివాసరెడ్డి, నల్గొండ డివిజన్ అధ్యక్షుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి జిల్లా యాదగిరి, కె జగదీశ్వర చారి ప్రచార కార్యదర్శి, ఊర రమేష్, ఉయ్యాల లింగయ్య, ఎం. రాంప్రసాద్, ఎండి. ఖుద్దుస్, దేవరకొండ యాదగిరి, డి సైదులు యాదవ్, చేపూరి రవి, ఎండి సయ్యద్, చింత యాదయ్య, టి. దశరథ, సోమచంద్ర శేఖర్, మేకల వెంకట్ రెడ్డి, ఎండి సలీం, టి. సత్తిరెడ్డి, కట్ట సుధాకర్, చిలుముల నరేందర్, ఆర్ ఆకాష్, కే శ్రీనివాస్ గౌడ్, ఎన్. సుధాకర్, బి. రామకృష్ణ, ఎన్. నాగరాజు, టి. శంకర్, కె. నరసింహస్వామి, వెంకట్ రెడ్డి, వినోద్ కుమార్, ఈ సందీప్, కంది సూర్యనారాయణ, వి. కిరణ్, బి స్వామి, గంగాధర వెంకటేశ్వర్లు, తిరుమలేష్, చెనగోని గిరిప్రసాద్, గుడిపాటి శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీజీ గారి 157వ జయంతి వేడుకలు

**అక్షర కలం, చౌటుప్పల్**



సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ 157,వ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్,వార్డు సభ్యులు పందుల యాదగిరి గౌడ్,కట్ల వనజ భాస్కర్ చారి,సభావత్ రఘునాయక్,చింతల శైలజ సత్యనారాయణ,సింగపంగా ప్రశాంతి రమేష్,నీళ్ల అనిత శంకర్,చిలువేరు రమాదేవి శంకర్,బల్గూరి శివ సాగర్,పట్నం బాలకృష్ణ గౌడ్,ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,పద్మశాలి సహకారం సంఘం చైర్మన్ చిలుకూరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల మురళి యాదవ్,అంగన్ వాడి టీచర్లు,ఆశ వర్కర్లు,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,కాంగ్రెస్ యువజన కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,కారోబార్ పున్నశీ యాదగిరి,కాంగ్రెస్ యువజన నాయకులు భానోతు కిరణ్ నాయక్,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం: ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరకలం దేవరకొండ:**



మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 16వ వార్డు గాంధీ బజార్‌లో ఉన్న గాంధీజీ విగ్రహానికి మున్సిపల్ వర్కర్లతో కలిసి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన మహాత్ముడి అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని, ఆయన కలలు కన్న సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, నాయకులు వేణుధర్ రెడ్డి, రయీస్, సురేష్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీజీ మార్గంలో నడవాలి

**-- సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి**

**--జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**అక్షరకలం నల్గొండ**

జైలు జీవితం నుండి బయటికి వచ్చిన తర్వాత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని జీవించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఖైదీలకు పిలుపునిచ్చారు.

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖైదీలు జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత నవ సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని, ఇందుకు ఖైదీలలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ముందుగా అ మార్పు తనలోనే రావాలని, గతంతో పోలిస్తే సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు వచ్చాయని, ఒకప్పుడు చదువు అంతగా ఉండేది కాదని, ప్రస్తుతం అందరూ చదువుకోవాలని కోరుకుంటున్నారని, జైలులో చదువు రాని ఖైదీలు తప్పనిసరిగా చదువు నేర్చుకోవాలని, జిల్లా యంత్రాంగం తరఫున బోధకులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమాజానికి తగ్గట్టుగా అందరూ నడవడికను మార్చుకోవాలని, చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని చెప్పారు. "పాఠశాలలో ఎక్కువ మంది ఉండాలి, జైల్లో తక్కువ మంది ఉన్నప్పుడే" ఆ సమాజం బాగుపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఖైదీలకు జైలులో అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నదని, వాటన్నిటిని




సద్వినియోగం చేసుకోవాలని, శిక్ష అనుభవించి బయటికి వచ్చిన ఖైదీలు ఒక లక్ష్యంతో జీవించాలని, స్వయం ఉపాధి చూసుకోవాలని, ప్రభుత్వం కూడా స్వయం ఉపాధి కల్పించేందుకు సహకరిస్తుందని తెలిపారు. జైల్లో మంచి అలవాట్లను నేర్చుకుని మంచి మనిషిగా బయటకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మొదటి అడిషనల్ సెషన్స్ జడ్జి కె. కవిత మాట్లాడుతూ జైల్లో ఖైదీలకు అనేక సౌకర్యాలు ఉన్నాయని, ఖైదీలు వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఓపికగా ఉండి సంస్కారవంతులై జైలు నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి హిమబిందు మాట్లాడుతూ ఖైదీలు మానవతా విలువలు నేర్చుకోవాలని, వారిని వారే మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, చదువురాని వారు చదువుకోవాలని, జైల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదనపు ఎస్పి రమేష్ మాట్లాడుతూ చిన్న చిన్న తప్పిదాల వల్ల జైలు పాలైన వారు తప్పులు చేస్తే ఎలాంటి శిక్షలు ఉంటాయో చట్టాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, అలాగే సమాజాన్ని గురించి కూడా తెలుసుకోవాలని, జైలు జీవితం తర్వాత మంచి పౌరులుగా మెలగాలని చెప్పారు. జైలు సూపరింటెండెంట్ కే. ఆనందరావు, డాక్టర్ కిరణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎడిజేలు వివిధ పోటీలలో గెలుపొందిన ఖైదీలకు బహుమతులను పంపిణీ చేశారు. జైలర్ అచ్చయ్య, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 33వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ

**అక్షరకలం,చండూరు**

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు తెలిపారు. శుక్రవారం చండూరులోని గాంధీజీ విద్యాసంస్థల ప్రాంగణంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 33వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతినెలలాగే ఈసారి కూడా 30 మంది నిరుపేదలకు రూ.1000 చొప్పున విలువ చేసే సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాణం ఉన్నంత వరకు పేదలకు సేవ చేస్తూ వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ఆశయమని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి-లక్ష్మి దంపతుల ప్రేరణతో గత 33 నెలలుగా రూ.15 లక్షల విలువైన సరుకులను అందిస్తూ కోడి శ్రీనివాసులు దంపతులు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, గాంధీజీ విద్యాసంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి బిడ్డకు 'ఎంబీబీఎస్' సీటు

**అక్షర కలం, చండూరు**

నిరుపేద కుటుంబానికి చెందిన ఓ గ్రామీణ విద్యార్థిని పట్టుదలతో శ్రమించి నీట్ ఫలితాల్లో ప్రతిభ చాటి, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. చండూరు పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన నరాముల వెంకటయ్య కుమార్తె గంగోత్రి, స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య పూర్తి చేసింది. అనంతరం హైదరాబాద్ హయత్‌నగర్‌లోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో బైపీసీ పూర్తి చేసి, నీట్‌లో ఉత్తమ ర్యాంక్ పొందింది. ఈ సందర్భంగా శ్రీ వశిష్ట కళాశాల ప్రతినిధులు జీఎం వంశీ, డీన్ శ్రీనివాస్ గౌడ్,



ఏజీఎం విజయ్ ప్రకాశ్ చండూరుకు విచ్చేసి, కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ ఆధ్వర్యంలో గంగోత్రిని ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థిని మెడికల్ సీటు సాధించడం అభినందనీయమని కరస్పాండెంట్ శేఖర్ పేర్కొనగా, కళాశాల పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్ వల్లే తన విజయం సాధ్యమైందని గంగోత్రి తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహబూబ్, మార్కెటింగ్ ఇంచార్జ్ పేర్ల గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# శాంతి, అహింసా మార్గంలో పోరాడినా మహనీయుడు మహాత్మా గాంధీ..

సర్పంచ్ చిలకలు మంజుల వెంకన్న

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

ఉపాధి హామీ పనులపై గ్రామసభ...



**తుంగతుర్తి అక్టోబర్0 2 (అక్షర కలం)**

తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామ0లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. ఆయన చూపిన అహింసా మార్గం నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని తెలిపారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

**వి బి జి రామ్2025-26 ఉపాధి హామీ పనులపై గ్రామసభ...**

గ్రామపంచాయతీ ఆవరణంలో వి బి జి రామ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో 2025 -26 సంబంధించిన పనులను ఏపీఓ కృష్ణయ్య వివరించారు. గ్రామంలో కొంతమందికి కూలీలు ఉపాధి హామీ పనులు చేసిన కూడా బిల్లులు రాలేదని అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావం వల్ల ప్రభుత్వం విబిజిరాశీ ఉపాధి హామీ పనులను దృష్టి పెట్టిందని కావున గ్రామంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు వెంటనే బిల్లులు వచ్చేటట్లు చూడాలని సంబంధితఅధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనెబోయిన శ్రీకాంత్, సింగల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఏపీవో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పాలకవర్గ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ,ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే ధ్యేయం

-- గాంధీజీ బాటలో అందరూ పయనించాలి

-- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**






మహాత్మా గాంధీ ఆశయాలు పూర్తిగా సాధించేందుకు అందరూ వారి బాటలో నడవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న పూజ్య బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ శాంతియుత వాతావరణం లో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడంలో ముఖ్య పాత్ర పోషించారని , స్వరాజ్యం రాకముందే కుల వివక్షతకు వ్యతిరేకంగా మతసామరస్య సాధనకు, అన్ని మతాలను గౌరవిస్తూ పోరాటం చేశారని చెప్పారు. గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బాపూజీ చెప్పారని, వారి ఆదర్శాలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం మూసి దగ్గరలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరున మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సంకల్పించిందని తెలిపారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ మహాత్మా గాంధీ బాటలో నడుస్తూ గ్రామపంచాయతీ నిధులను నేరుగా సర్పంచ్ ల ఖాతాలో జమ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గాంధీజీ ఆశయాలు పూర్తిగా సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో కుల, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. మోహన్ దాస్ కరం చంద్ గాంధీగా, తర్వాత మహాత్మా గాంధీగా ఆయన పేరుగాంచారని, అహింస పద్ధతిలో పోరాటాన్ని చేస్తే తప్పక విజయం సిద్ధిస్తుందన్న గొప్ప విషయాన్ని చాటిచెప్పారని, వారి ఆశయాలు ఇప్పటి తరానికి ఆదర్శమని, నవ సమాజ నిర్మాణంలో సమానత్వ సాధనకు, లింగ సమానత్వానికి వారి ఆశయాలు తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలలో గాందేయత్వం స్పష్టంగా గోచరిస్తుందని, పథకాలాన్ని నిరుపేద, అవసరమున్న వారికే ఉండాలన్న వారి ఆశయాలను నెరవేర్చేందుకు ఉదాహరణ అని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అహింస ,సత్యం అనే ఆయుధాలతో పూజ్య బాపూజీ భారతదేశ స్వాతంత్రాన్ని సాధించారని, వారి అడుగుజాడల్లో అందరు నడవాలని అన్నారు. కార్పొరేటర్ కవిత మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, స్థానిక తహసిల్దార్ పరశురాం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

# అన్న ఆశయానికి నివాళి.. గ్రామానికి వైకుంఠ రథం

సంపత్ జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచేలా గ్రామానికి సేవా కానుక

ప్రజాసేవలో సర్పంచ్ శ్యామల - కుమార్

**ఇల్లందకుంట,అక్టోబర్02 ( అక్షర కలం ):**





అన్నపై ఉన్న ప్రేమను, గ్రామ ప్రజలపై ఉన్న బాధ్యతను చాటుతూ సిరిసేడు సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల -కుమార్ మానవీయతను చాటుకున్నారు. తన అన్న సంపత్ ఆశయం కోసం తనను ప్రజాసేవలో ముందు ఉండాలని దీవించి తన గెలుపు కోసం ప్రాణం ఉన్నంత వరకు పని చేసి సర్పంచ్ గా గెలిపించి అనారోగ్య సమస్య తో మృతి చెందడం బాధాకరం అని , తన సాగ బలం కోల్పోయినని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న సంపత్ జ్ఞాపకార్థంగా గ్రామ ప్రజల కోసం వైకుంఠ రథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల - కుమార్ మాట్లాడుతూ.. తన అన్న సంపత్ ఇక మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోయేలా గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజల కోసం ఎల్లవేళలా ముందుండి సేవ చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంశీ, వార్డు సభ్యులు, కార్యదర్శి శ్రీను, కారోబార్ రాంబాబు, మాజీ ఎంపిటీసీ చిన్నరాయుడు, జేకే, దామోదర్, ముస్తఫా, షఫీ, శేఖర్, దాస్, అంజి, సంపత్, చిరంజీవి, జానీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపర్తి లో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు..

**తుంగతుర్తి అక్టోబర్ 2 (అక్షర కలం)**



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి శు క్రవారం గ్రామ శాఖ నాలీ సైదులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు సాంకృనాయక్ , కిషన్ మోర్చా జిల్లా కోశాధికారి చందసాగర్ వారికిబిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని చూసి భారతీయ జనతా పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుస్తారని దిమా వ్యక్తం చేశారు.చేరిన వారిలోకుక్కల ఎల్లయ్య, నలబాల వీరన్న, కోటగిరి రవి, పాల శీను, సోమయ్య, కంజట్ల రాజా రావు ,అన్నేబోయిన యాకన్న, అన్యబోయిన యాకన్న, అన్యబోయిన వెంకన్న, రమేష్ ,కోట స్వామి ,బోగోజు సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యాయులకు ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి పురస్కారాలు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వేడుకల్లో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు విశేష ప్రతిభ కనబరిచారు. విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లాకు చెందిన 9 మంది ఉపాధ్యాయ జంటలకు సంస్థ నిర్వాహకులు "గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ దంపతుల పురస్కారం" ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

భావి తరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలోనూ, విద్యా



విలువల వ్యాప్తిలోనూ వీరు కనబరుస్తున్న అంకితభావాన్ని నిర్వాహకులు ఈ సందర్భంగా కొనియాడారు.

పురస్కార గ్రహీతల వివరాలు:

- లి వరిమళ్ళ నల్లా రెడ్డి -- దంపతులు
- లి జి. వెంకటేష్ -- దంపతులు
- లి టి. యువతి -- దంపతులు
- లి మహేందర్ అనిమోని -- దంపతులు
- లి బి. కె. వెంకటేష్ -- దంపతులు
- లి నూర్జాహన్ -- దంపతులు
- లి పి. మురళీధర్ రెడ్డి -- దంపతులు
- లి వి. నాగరాజు -- దంపతులు
- లి బి. శివ కుమార్ -- దంపతులు

రాష్ట్రస్థాయిలో ఈ అవార్డులను కైవసం చేసుకుని జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతిని చాటిన ఉపాధ్యాయులకు అంతర్జాతీయ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ లిశ్రీ గున్న రాజేందర్ రెడ్డి, ఎన్ టి ఎస్ ఎఫ్

జిల్లా అధ్యక్షులు శ్రీ పాల్వాయి లక్ష్మీనారాయణ, ఎన్ టి ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, సంస్థ జిల్లా అధ్యక్షులు రాజు సాగర్, మోటివేషనల్ స్పీకర్ శ్రీ ఈశ్వర్ సార్, శ్రా నరసింహులు గౌడ్ పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం.... - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....

**మెదక్, అక్టోబర్ 02(అక్షర కలం)**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య కోసం మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకు వచ్చారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లో ఎ వో యునాస్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, సిబ్బంది ,తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.



# గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

ఘనంగా గ్రామంలో ఘనంగా జయంతి కార్యక్రమాలు --

మహనీయుల ఆశయాలను కొనసాగించాలని పిలుపు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యం. నార్య నాయక్ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి



చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యం. బిక్య నాయక్, వార్డు సభ్యులు యం. కిషోర్ నాయక్, రుక్మిణి, సునీత, అంగన్వాడీ టీచర్ పుష్ప, ఆశా వర్కర్ శంకరమ్మ, పంచాయతీ సెక్రటరీ లచ్చుమన్ నాయక్, ఏవో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం కోసం చేసిన కృషి దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు

30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ది

ప్రతి జిల్లాలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారి

వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా నగదు రహిత వైద్యం

ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియ సులభతరం

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెల్లడి

**హైదారాబాద**

వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ...ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు.

# గెలిచిన సంఘాలు కొనసాగితే ప్రైవేటీకరణ తధ్యం. ---- ఇల్లందు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

కెసిఆర్ పది సంవత్సరాలుగా సింగరేణిని కేంద్ర ప్రభుత్వ కబంధ హస్తాల నుండి కాపాడుతూ కార్మికుల పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం జీబీకేఎస్ మాత్రమే అన్నారు. దసరా పండగ దగ్గర పడ్డప్పటికీ సింగరేణి కి లాభం, బోనస్ ఎంత వచ్చిందో, బోనస్ ఎంత శాతం కార్మికులకు ఇస్తున్నారు ఇప్పటివరకు తెలియకపోవటం శోచనీయమన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్ విషయంలో ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం ప్రకటించకపోవడం ఈ విషయంలో జాతీయ సంఘాలకు ఉలుకు పలుకు లేదని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సస్యశ్యామలంగా ఉన్న సింగరేణి సంస్థను ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తలవొగ్గి ప్రైవేటీకరణ దశగా తీసుకొని పోతున్నారని కార్మికులు ఆవేదన చెందుతున్నారని ఇల్లందు ఏరియా టీబీజీకే ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్ అన్నారు. జాతీయ సంఘాల వైఖరి పై ఉద్యోగులు, అధికారులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో హక్కుల విషయంలోను కార్మికుల సంక్షేమ విషయంలోను కార్మికులకు అడగకముందే కార్మికులకు దక్కేవన్నారు. కెసిఆర్ కార్మికుల పక్షాన ఆలోచన చేసి కారుణ్య నియామకాలు ద్వారా 20వేల ఉద్యోగాలను ఇచ్చారని తెలిపారు. ఉద్యోగులు ఎక్కువమంది ఉన్నారనే కుంటి సాకుతో సంవత్సర కాలం నుండి సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం కారుణ్య ఉద్యోగాలు ఇవ్వకుండా కుట్ర పన్నుతున్నారని, కార్మికుడికి బదులుగా వారసులను తీసుకుంటున్నారు, తప్ప కొత్తగా తీసుకోవడం లేదనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. ఒక జాతీయ సంఘం ఫిట్ మీటింగులు, స్ట్రక్చర్ మీటింగ్ లు పెట్టి కార్మికులకు మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారని, ఇంకో సంఘం రాష్ట్ర ప్రభుత్వ నికి తొత్తుగా మారి ఏదో సాధించామని మేకపోతు గంభీరాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇంతకుముందు సింగరేణిలో యజమాన్యానికి భయపడే కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి, తొత్తులుగా మారిన సంఘాలతో కార్మికులు భయపడుతున్నారని తెలిపారు. ఇది మంచి సంస్కృతి కాదని, కార్మికులు వీరి చేష్టలను తిరస్కరిస్తున్నారనే విషయాన్ని ఆ సంఘాలు గ్రహించాలన్నారు. సింగరేణి యాజమాన్యంతో ప్రభుత్వంతో పోరాడి చర్చించి కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కులను, వారు పొందాల్సిన సంక్షేమ పథకాలను సాధించిన చరిత్ర టీబీజీకేఎస్ దేనని, పోరాటాలతోనే ఈ సింగరేణి బతికి ఉందని లేకపోతే ఎప్పుడో ప్రైవేటీకరణకు దారులు పడేవని జాఫర్ అన్నారు. ఇప్పటికైనా జాతీయ సంఘాలు కనులు తెరవాలని ఐక్య పోరాటాల ద్వారా కార్మిక సమస్యలను సాధించేందుకు సిద్ధం కావాలని కోరుతున్నామన్నారు. పండుగలు దగ్గర పడడం వల్ల కార్మికులు ఆందోళన పడుతున్నారని, సింగరేణికి బకాయి పడ్డ 60, వేల కోట్లను విడుదల చేసి వాస్తవ లాభాలను ప్రకటించి 36% వాటాను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



# తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల కమిటీ ఎన్నిక

**గౌరవ అధ్యక్షులుగా భూక్యా రంజిత్ నాయక్**

**అధ్యక్షులుగా బానోతు బన్సీలాల్ నాయక్**

**ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్**



**అక్షర కలం/ కారేపల్లి:**

తెలంగాణ గిరిజన సంఘం (టి జి ఎస్) కారేపల్లి మండల మహాసభ కారేపల్లి భాగం రామ నర్సయ్య భవన్ లో అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. మహాసభలో 15 మందితో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా గాదేపాడు సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్, అధ్యక్షులుగా ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా: రామచంద్ర నాయక్, భూక్యా తోప్య నాయక్. ఉపాధ్యక్షులుగా: భూక్యా రాంబాబు, ధరావత్ వినోద్ కుమార్, వాంకుడోత్ దళ్ సింగ్ నాయక్. సహాయ కార్యదర్శులుగా: కేలోత్ రవి నాయక్, మాళోత్ బాలు నాయక్, భూక్యా రమేష్, ధరావత్ రవికుమార్. తదితర గిరిజన సమస్యలపై మహాసభ చర్చించి తీర్మానాలను ఆమోదించింది. మహాసభ ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం మహాసభ డిమాండ్ చేసిందాని భూక్యా వీరభద్రం తెలిపారు.

# గాంధీజీ అడుగుజాడల్లో నడవడం అందరి బాధ్యత... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అహింస, సత్యం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు కాలాతీతమైనవని, నేటి సమాజానికి ఆయన మార్గదర్శకత్వం ఎంతో అవసరమని అన్నారు. చెడును నిరోధిస్తూ, శాంతియుత మార్గంలో లక్ష్యాలను సాధించవచ్చని గాంధీజీ తన జీవితం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కనిన గ్రామ స్వరాజ్యం, పారిశుద్ధ్యం (స్వచ్ఛత) సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మహాత్మా గాంధీ జయంతి... సాక్షిగా జర్నలిస్టుల పోరుబాట....

**- పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి.....**

**- గాంధీ విగ్రహం ముందు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే'...**

**- కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం....**





**మెదక్, అక్టోబర్02 (అక్షర కలం**

దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం మెదక్ రాందాస్ చౌరస్తాలో డిమాండ్స్ డే నిరసన చేపట్టి, కలెక్టర్ ఎఓ యూనుస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు. పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుంది. స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస, అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం, 2007లో ఏర్పాటు చేయబడింది. జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీ, మీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదు. ముద్రణ, ప్రసార డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతోపాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి. శ్రీనివాస్ శర్మ, ఐజేయూ సభ్యులు శ్రీనివాస్ మిన్పూర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బొందుగుల నాగరాజు, ప్రెస్ క్లబ్ కోశాధికారి అశోక్, గౌరవ అధ్యక్షులు ఫారూక్ హుస్సేన్, శ్రీధర్, హరినాథ్, కామాటి కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు రమేష్ గౌడ్, నగేష్, శివ చరణ్, రాము పటేరి, ప్రకాష్, రామ కృష్ణ గౌడ్, కృష్ణ గౌడ్, రాజశేఖర్, బోనగిరి చంద్రశేఖర్, గోవర్ధన్ రెడ్డి, చింతల రమేష్, ఖయ్యూం, యూసుఫ్ అలీ, సఫ్దర్, హమీద్, రాము పటేరి, నరేందర్, నర్సింహులు, సత్యనారాయణ, బైరవరెడ్డి, రాంచందర్ రెడ్డి, గిరి, శ్రీహరి గౌడ్, కార్తీక్, సాయి, ఆంజనేయులు గౌడ్, సుభాష్, రాఘవులు, జనార్దన్, రఘు, స్వాగత్ రాజు, శ్రీను, రాజ శేఖర్, అల్లాడి శేఖర్, లక్ష్మి నారాయణ, మురళీధర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందివ్వాలి**

**టిజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్,**

**ఖమ్మంలో ఆందోళన బాట పట్టిన జర్నలిస్టులు**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిజేఎఫ్ పోస్టు కార్డు ఉద్యమం**

**గాంధీ జయంతి నాడు జర్నలిస్టుల నిరసన గళం**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి తక్షణమే మానుకోవాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించకపోగా వారి పట్ల చిన్న చూపు చూడడం సరైనది కాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జర్నలిస్టులు వారం రోజులు పాటు చేపట్టే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఖమ్మం కేంద్రంలోని గాంధీ చౌక్ లో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నేరుగా ఉత్తరాలు చేరే విధంగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అవి అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన ఉత్తరాలను నేరుగా ముఖ్యమంత్రి పేరుతో సీఎం కార్యాలయానికి బట్వాడా చేశారు. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ బాక్సుల్లో ఉత్తరాలను వేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... గత ప్రభుత్వం 23. 2 ఎకరాల స్థలానికి క్యాబినెట్ ఆమోదం పొంది జీవో తీసుకువచ్చిందని, ఖమ్మం జర్నలిస్టులకు నివాస స్థలాల కోసం ఈ స్థలాన్ని కేటాయించిందని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాన్ని ఇవ్వకుండా తన వెయ్యి రోజుల పాలనను పండగల జరుపుకోవడం సరైదేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అంశంలో చిత్తశుద్ధి చూపించడం లేదని, గతంలో జారీ చేసిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పనిచేయడం లేదని, హెల్త్ కార్డులు ఏ హాస్పిటల్ లో పనిచేస్తాయో ఆయా ఆసుపత్రుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ... న్యాయబద్ధంగా జర్నలిస్టులకు రావాల్సిన ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం మంచిది కాదని, తమకు అవసరం వచ్చినప్పుడు జర్నలిస్టులను ఒక పావుగా వాడుకొని కరివేపాకుల తీసివేయటం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేయలేని దుస్థితిలో మన మంత్రులు ఉండటం బాధాకరం అన్నారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వారి పాలనలో జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేసి సంపూర్ణ సార్ధకత నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పానకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, కె.వి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి, ఇస్లాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, బత్తుల శంకర్, లింగయ్య, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు,సాయి, రామకృష్ణ, కళ్యాణ్, ఎన్ టీవీ సాయి, పాశం వెంకటేశ్వర్లు, వెంపటి నాయుడు, బిక్షం, కీర 9 న్యూస్ రమేష్, రవి, శ్రీధర్, పప్పుల వేణుగోపాల్, వెంకన్న, సంగమేశ్వర ప్రసాద్ , నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సాంగ్ షూటింగ్‌లో ప్రఖ్యాత జానపద డాన్సర్ జాను లిరితో సహా డాన్సర్ గ దండు సారయ్య .

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

మహిళల ప్రీతి పాత్రమైన సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లాలోని కమలాపూర్ గ్రామంలో లో నిర్వహిస్తున్న ప్రత్యేక బతుకమ్మ సాంగ్ షూటింగ్‌లో ఇల్లందు 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ప్రఖ్యాత జానపద డాన్సర్ జాను లిరితో తోటి డాన్సర్ గా పాల్గొని సందడి చేశారు. ప్రముఖ ఫోక్ డాన్సర్ జాను లిరితో కలిసి ఆయన సాంగ్ షూటింగ్‌లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలు, బతుకమ్మ పండుగ వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ప్రత్యేక సాంగ్‌ను రూపొందిస్తున్నారు. భూపాలపల్లి ప్రాంతంలోని ప్రకృతి అందాల మధ్య కొనసాగిన షూటింగ్‌లో పలువురు కళాకారులు, డాన్సర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను ప్రతిబింబించేలా పాటను రూపొందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భూపాలపల్లి జిల్లా డాన్స్ యూనియన్ కళాకారుల తరపున దండు సారయ్య ను ఘనంగా సన్మానచేశారు. సాంగ్ షూటింగ్ సందర్భంగా భూపాలపల్లి జిల్లా డాన్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లందు మునిసిపల్ 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ను ప్రముఖ ఫోక్ డాన్సర్ జాను లిరిలను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. కళాకారులు, డాన్స్ మాస్టర్లు, యూనియన్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండు సారయ్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, మన జానపద కళలు, కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కళాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. తెలంగాణ పండుగలు, జానపద కళలు, సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా రూపొందుతున్న బతుకమ్మ సాంగ్ విజయవంతం కావాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. భూపాలపల్లి జిల్లా డాన్స్యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం లో జిల్లా గౌరవఅధ్యక్షులు దుర్గంరమేష్ ,రాజేష్ జిల్లా అధ్యక్షులు గణేష్‌కళ్యాణ్,బబ్లూ,అఖిల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955